ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 23.02.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత అంతరిక్ష రంగం సవాళ్ల దశను దాటి అద్భుత విజయాలు నమోదు చేసే స్థాయికి ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
2. కృత్రిమ మేధ రంగంలో సహితం భారతదేశం వేగంగా గుర్తింపు తెచ్చుకుంటోందని ప్రధానమంత్రి ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో అన్నారు.
3. ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఈ రోజు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి.
4. యాదగిరి గుట్ట ఆలయంలో దేశంలోనే ఎత్తైన స్వర్ణ విమాన గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఆవిష్కరించారు.

----------------------

## MANN KI BAAT

భారత అంతరిక్ష రంగ ప్రయాణం అడుగడుగునా సవాళ్లను అధిగమించి ఈనాడు అద్భుతమైన విజయాలు నమోదు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత నెలలో ఇస్రో 100వ రాకెట్ ప్రయోగం కేవలం ఒక సంఖ్య మాత్రమే

కాదని, అంతరిక్ష రంగంలో కొత్త శిఖరాలను చేరుకోవాలనే మన సంకల్పాన్ని కూడా ప్రతిబింబిస్తోందని ప్రధానమంత్రి ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో అన్నారు. అంతరిక్ష శాస్త్రవేత్తల బృందంలో పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం, అంతరిక్ష రంగం దేశ యువతకు అద్భుతమైన వేదికగా మారుతుండడం విశేషమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**BYTE -1**

కృత్రిమ మేధ రంగంలో కూడా భారతదేశం దూసుకెళ్తోందని, ఇటీవల పారిస్ లో జరిగిన సమావేశంలో భారతదేశం ఏఐ రంగంలో సాధించిన పురోగతికి ఎంతో ప్రశంస లభించిందని నరేంద్ర మోదీ తెలిపారు. తెలంగాణలోని ఆదిలాబాద్‌లో ఒక ప్రభుత్వ పాఠశాలలో **"థోడాసం కైలాశ్"** అనే ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ సాధనాల సహాయంతో కొలామి భాషలో పాటను కంపోజ్ చేయడాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**BYTE -2**

కొద్ది రోజుల్లో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ, సైన్స్ పట్ల ఉత్సుకతను మరింత పెంచుకోవడానికి పిల్లలు, యువత పరిశోధనా ప్రయోగశాలు, ప్లానిటోరియం, స్పేస్ సెంటర్ల వంటి ప్రదేశాలను సందర్శించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

**BYTE -3**

ఈసారి మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు వివిధ రంగాలలో విజయం సాధించి, ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న మహిళలకు తమ సామాజిక

మాధ్యమ ఖాతాలను అప్పగిస్తానని, ఆ రోజున మహిళలు ఈ వేదికల ద్వారా తమ అనుభవాలను దేశ ప్రజలతో పంచుకుంటారని ప్రధానమంత్రి చెప్పారు.

**BYTE -4**

'ఖేలో-ఇండియా' ప్రచారం ఫలితంగా ఎంతోమంది ఆటగాళ్ళు బయటి ప్రపంచానికి తెలుస్తున్నారని అంటూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన జ్యోతి యారాజీ పేరును ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మన యువ అథ్లెట్ల దృఢ సంకల్పం, క్రమశిక్షణతో భారతదేశం నేడు ప్రపంచ క్రీడా శక్తి కేంద్రంగా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు.

**BYTE -5**

ఊబకాయం ఈనాడు ఆందోళన కలిగించే ఆరోగ్య సమస్యగా మారిందని, అందరూ కలసి చిన్న చిన్న ప్రయత్నాల ద్వారా ఈ సవాలును ఎదుర్కోవాలని ప్రధాని సూచించారు. వంట నూనె వినియోగాన్ని పది శాతం తగ్గించడం ఈ సమస్యకు ఒక ఉత్తమ పరిష్కారమని అన్నారు.

**BYTE -6**

పరీక్షల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా పూర్తి సానుకూల స్ఫూర్తితో పరీక్షలు రాయాలని అన్నారు. తాము నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చ కార్యక్రమం ఇప్పుడు సంస్థాగత రూపానికి చేరడం సంతోషం కలిగిస్తోందని ప్రధాని అన్నారు.

**NSD**

-----------------------

**MKB REACTIONS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించిన పలు అంశాలు విజ్ఞానదాయకంగా ఉన్నాయని వివిధ వర్గాల ప్రజలు ఆకాశవాణితో అన్నారు.

----------బైట్స్------------

**అనౌన్స్ మెంట్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారం చేస్తుంది.

----------------------

**SLBC**

ఎస్ఎల్ఎల్బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే 11 కి. మీ వరకు లోకో ట్రైన్లో వెళ్ళిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడి నుంచి 3 అడుగుల మేర నీరు నిలిచి ఉండడంతో నడుచుకుంటూ టన్నెల్ బోరింగ్ మిషన్ వద్దకు చేరుకున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ రెండు వైపులా మట్టి, బురద నిండిపోవడంతో వాటిని తోడేవరకు చిక్కుకున్న వారిని బయటకు తీయలేని పరిస్థితి ఉన్నట్టు చెబుతున్నారు. ఘటనా స్థలంలో ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు నేవి ఉన్నత అధికారులను సలహాలను కూడా తీసుకుంటున్నామని చెప్పారు. సొరంగంలో మట్టిలో ఇరుక్కుపోయిన ఎనిమిది మంది ఆనవాళ్లను ఇంకా గుర్తించలేదని తెలిపారు. నేడు మరోసారి ఎన్టీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ నిపుణులతో చర్చించిన

అనంతరం 14వ కిలోమీటర్ సమీపంలో పక్కనుండి పైభాగం నుండి కూడా డ్రిల్లింగ్ పనులు చేసేలా నిర్ణయం తీసుకున్నామని మంత్రి చెప్పారు. ఇలాఉండగా, టన్నెల్ వద్ద జరుగుతున్న సహాయక చర్యల గురించి కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుకున్నారు.ఎస్ఎల్బీసీ ఘటనపై ప్రభుత్వ చర్యలను రాహుల్ అభినందించారు. చిక్కుకున్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలూ చేయాలని సూచించారు.

**(PTC-NGKL/HYD)**

--------------------

**యాదాద్రి**

దేశంలోనే అత్యంత ఎత్తైన దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు యాదగిరి గుట్ట ఆలయంలో ఆవిష్కరించారు. 68 కిలోల బంగారాన్ని ఉపయోగించి 80 కోట్ల రూపాయల వ్యయంతో ఈ బంగారు గోపురాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా జరిగిన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేకంలో ముఖ్యమంత్రి సతీ సమేతంగా పాల్గొన్నారు.

**పీటీసీ/యాదాద్రి**

----------------------------

**శ్రీధర్ బాబు**

బీసీలకు 42% రిజర్వేషన్లపై త్వరలోనే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఈ విషయంలో BJP వైఖరి ఏమిటో

చెప్పాలని, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. MLC ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్లో మాట్లాడుతూ, అన్ని వర్గాలకూ లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు.

**(DESK)**

--------------------------

**పాఠశాల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజీపేట పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రముఖ కవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి. నారాయణ రెడ్డి చిన్నప్పుడు ఈ పాఠశాలలోనే చదువుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామస్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**పీటీసీ-రాజన్న సిరిసిల్ల**

---------------------

**శివరాత్రి- సీతక్క**

ములుగు జిల్లా రామప్ప దేవాలయంలో శివరాత్రి వేడుకల ఏర్పాట్లను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శివరాత్రి వేడుకలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే

అవకాశం ఉందని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని, బస్సుల సంఖ్య పెంచామని తెలిపారు.

**(PTC-MLG)**

------------------------